# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో బుధవారం ప్రజా పాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


సూర్యాపేట టౌన్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ


సూర్యాపేట టౌన్ : జెడ్పీ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్


సూర్యాపేట అర్బన్ : మున్సిపల్ కార్యాలయంలో..


తిరుమలగిరి : మార్కెట్ కార్యాలయంలో..


తుంగతుర్తి : తహసీల్దార్ కార్యాలయంలో..


అర్వపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..


పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయంలో..


ఆత్మకూర్(ఎస్) : తహసీల్దార్ కార్యాలయంలో..


మద్దిరాల : పోలీస్ స్టేషన్‌లో..


చివ్వెంల : తహసీల్దార్ కార్యాలయంలో..


నాగారం : తహసీల్దార్ కార్యాలయంలో..


పెన్‌పహాడ్ : తహసీల్దార్ కార్యాలయంలో..


నాగారం : పోలీస్‌స్టేషన్‌లో..


తుంగతుర్తి : వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో..


అర్వపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో..

## క్లుప్తంగా

### లక్ష్యం పూర్తి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**భానుపురి :** గడువులోగా సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆదేశించారు. సీఎంఆర్‌పై బుధవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో మిల్లర్లు, అధికారుతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. సీఎంఆర్ గడువు నవంబర్ 12 నాటికి పెంచినట్లు తెలిపారు. మిల్లులను ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేస్తూ సీఎంఆర్ పూర్తి చేసే విధంగా చూడాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, డీఎస్‌ఓ మోహన్ బాబు, డీఎం రాము, ఏఎస్‌ఓ శ్రీనివాస రెడ్డి, మిల్లర్లు హాజరైనారు.

### నియమాలు పాటించాలి


వాహనదారుడికి సూచనలు చేస్తున్న ఎస్పీ

**సూర్యాపేటటౌన్ :** వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని ఎస్పీ నరసింహ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీని ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలతో మర్యాదగా ప్రవర్తిస్తూ.. వారికి భద్రతాపరమైన అంశాల గురించి వివరిస్తూ, తనిఖీలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా వ్యాపారాలు చేసుకోవాలని వ్యాపారులకు తెలియజేశారు.

### రోడ్డెక్కిన అన్నదాతలు

**నూతనకల్ :** యూరియా సరఫరాలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై బుధవారం రైతులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, పీవైఎల్ జిల్లా కార్యదర్శి దేసోజు మధు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మున్నా అశోక్, ఇమ్మారెడ్డి లింగారెడ్డి, తీగల మల్లారెడ్డి, దగ్గుల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.
**మద్దిరాల :** మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై రైతులు బుధవారం యూరియా కోసం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.
**చివ్వెంల :** యూరియా ఇబ్బందుల నుంచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట ధర్నా నిర్వహిలచారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రాము, రేగటి లింగయ్య, మండవ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


నూతనకల్ : రాస్తారోకో చేస్తున్న రైతులు

## బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం


సూర్యాపేట అర్బన్ : రక్తదానం చేస్తున్న యువకులు

**సూర్యాపేట అర్బన్ :** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఏరియా హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, పార్లమెంట్ కో కన్వీనర్ మన్మథరెడ్డి, నాయకులు కర్నాటి కిషన్, సాయిరెడ్డి, రుక్మారావు, మురళీధర్ రెడ్డి, పాండురంగ చారి, మీలా కృష్ణయ్య, మేడబోయిన యాదగిరి పాల్గొన్నారు.
**చివ్వెంల :** మండల బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్, పేర్వారం లక్ష్మణ్‌రావు, ధరావతు శ్రీనివాస్‌నాయక్, రమావత్ మంగ్తానాయక్, జంపాల వెంకటేశ్వర్లు, కెయ్యల రాజ్‌కుమార్, గన్నోజు భరత్ కుమార్,


మద్దిరాల : మండల కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

కాసుల వీరస్వామి, ధరావతు జానునాయక్, రఘునాయక్, మల్సూర్ నాయక్, కోడి లింగయ్య, కాసుల వెంకన్న, మంగ్యా నాయక్, బానోతు సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.
**మద్దిరాల :** నిజాం నవాబుల నిరంకుశపాలనకు చరమగీతం పాడిన సెప్టెంబర్ 17 సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు వల్లపు అశోక్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగూరి రమేష్, జిల్లా నాయకులు భూతం సాగర్, తాడోజు విక్రమచారి, ఎలిమినేటి రాము, వెలుగు జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

### హక్కుల పరిరక్షణకు పోరాడుదాం

**సూర్యాపేట :** ఆర్టీసీ, కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్యఉద్యమాలు చేయాలని ఆర్టీసీ స్టాఫ్ – వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రీజినల్ కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు. సూర్యాపేట డిపోలో బుధవారం యూనియన్ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో అధ్యక్షుడు డి.రవి యూనియన్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఆర్టీసీలో పనిభారం, వేధింపులు తగ్గాలంటే కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, యల్లయ్య, పిచ్చయ్య, ఆంజనేయులు, ప్రవీణ్, ప్రేమ్ కుమార్, భాస్కర్, పరమేష్, యాదగిరి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

### కాంట్రాక్ట్ ఉద్యోగులకు అండగా..

**సూర్యాపేట అర్బన్ :** రాష్ట్రంలోని పలు ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా ఏరియా హాస్పిటల్ వద్ద కాంట్రాక్టు ఉద్యోగులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడారు. ఆరు నెలలుగా వేతనాలు విడుదల చేయకపోవడంతో దాదాపు 120 మంది ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏజెన్సీ విధానాలను పక్కనపెట్టి, ఉద్యోగుల హక్కులను రక్షించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, పార్లమెంట్ కో కన్వీనర్ తుక్కాని మన్మథరెడ్డి,సాయిరెడ్డి రుక్మారావు, మురళీధర్ రెడ్డి, పాండురంగ చారి, మీలా కృష్ణయ్య, మేడబోయిన యాదగిరి, తాళ్ల నరేందర్ రెడ్డి, ఫణి నాయుడు, నరసయ్య, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల త్యాగ ఫలితంగానే విముక్తి


సూర్యాపేట : అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు


తిరుమలగిరి : నివాళులర్పిస్తున్న నాయకులు

**తిరుమలగిరి :** కమ్యూనిస్టుల త్యాగ ఫలితంగానే నిజాం రజాకార్ల నుంచి విముక్తి లభించిందని తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన వారి చిత్రపటాలకు మంగళవారం స్థానిక చౌరస్తాలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమరుల స్ఫూర్తితో బహుజన తెలంగాణ సాధించాలని అన్నారు. కార్యక్రమంలో కడెం లింగయ్య, చేను శ్రీనివాస్, సోమయ్య, భిక్షం, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
**సూర్యాపేట :** సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం బాలెంల, పిన్నాయిపాలెం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే తెలంగాణకు విముక్తి లభించిందని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, ఎండీ పాషా, దేశగాని హేమలత, బూర సైదులు, పెంద్ర కృష్ణ, చెవుల జలంధర్, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.
**అర్వపల్లి :** అర్వపల్లిలో బుధవారం పూలే–అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య ఆధ్వర్యంలో సాయుధ పోరాటయోధులకు నివాళులర్పించారు. అలాగే జాజిరెడ్డిగూడెంలో అమరవీరుల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, వీరయ్య, శిగ వెంకన్న, కొమ్ము విజయ్, పిచ్చయ్య, రవికుమార్, శేఖర్, శ్రీను, శ్రీకాంత్, అంజయ్య, మధు, బైరబోయిన వెంకన్న, కొమారి నాగరాజు, రాములు, వెంకటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


అర్వపల్లి : నివాళులర్పిస్తున్న పూలే-అంబేద్కర్ ఆశయ పోరాట సమితి నాయకులు


జాజిరెడ్డిగూడెంలో సీపీఎం ఆధ్వర్యంలో..

## వైభవంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**తిరుమలగిరి :** విశ్వకర్మ జయంతిని బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ హోమం, మహా మృత్యుంజయ హోమం, గాయత్రి హోమాలను నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. వేడుకలకు ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్సోజు నరేష్, వై.ధీన్‌దయాళ్, భాస్కర్, రవీందర్, మధు, అడ్డబొట్టు చారి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.
**నాగారం :** వర్ధమానుకోట గ్రామంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేసి, విశకర్మ పతాకం ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన సైరెడ్డి మల్లారెడ్డి –వసంతాదేవి దంపతులు తమ తల్లిదండ్రులైన సైరెడ్డి పిచ్చిరెడ్డి –లక్ష్మమ్మల జ్ఞాపకార్థం స్వామి, అమ్మవార్లకు రూ. 1.50లక్షల విలువ చేసే వెండి కిరీటాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేడోజు పోతులూర చారి, బొల్లు వీరయ్య, ఆకుల వెంకటయ్య, మేడోజు రాంబ్రహ్మం, మేడోజు ఆంజనేయులు, ఆకుల శ్రీనివాస్, మామిడి సత్యనారాయణ, బాణాల పోతులూరాచారి, కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరిలో విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్, తదితరులు


నాగారం : వర్ధమానుకోటలో విశ్వకర్మ జెండాను ఆవిష్కరిస్తున్న భక్తులు

### • ప్రధాని మోదీ జన్మదినం


సూర్యాపేట అర్బన్ : ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బుధవారం బీజేపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న సంకినేని, తదితరులు

### అమరవీరులకు నివాళి

**తుంగతుర్తి :** ఎందరోవీరుల పోరాటాల ఫలితంగానే సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సాయుధ పోరాటయోధుడు భీంరెడ్డి నర్సింహారెడ్డితోపాటు పలువురు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, బీఎస్ అభిమానులు, ఎంసీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే

**సూర్యాపేట అర్బన్ :** విలీనం, విమోచన కాదు సెప్టెంబర్ 17 తెలంగాణకు ముమ్మాటికీ విద్రోహ దినమేనని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పేర్ల నాగయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల జెండాలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, నాయకులు పుష్పాల అంజయ్య, ఉత్తరాది మోహన్, పోలెపాక ఉప్పలయ్య, ఉత్తరాది రాజేష్, ప్రగతి శీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కట్ట రమేష్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు భీమనపల్లి ప్రకాష్, ఐతరాజు నవీన్, ఉత్తరాది నితిన్ పాల్గొన్నారు.
**నాగారం :** సెప్టెంబర్ 17 తెలంగాణకు విలీనం, విమోచన దినం కాదని.. అది ముమ్మాటికీ విద్రోహ దినమే అని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు పోలెబోయిన కిరణ్ అన్నారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని యానాల వీరారెడ్డి స్థూపం వద్ద నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ స్వార్థపూరిత ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సాయుధ పోరాటంపై ఉక్కుపాదం మోపి.. ప్రజల హక్కులను, స్వేచ్ఛను హరించడంతోపాటు అనేక మందిని పొట్టన పెట్టుకుందన్నారు.


సూర్యాపేట అర్బన్ : నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు తడకమళ్ల సంజీవ, యానాల సుధాకర్‌రెడ్డి, కాసం వీరయ్య, నాతి ఉప్పలయ్య, గాడుదుల శ్రీను, పల్లెర్ల సోమయ్య, దిగోజు ఉపేందర్, భూషబోయిన రమేష్, నాతి బాలరాజు, తంగెళ్లపల్లి విక్రమ్, వేముల గణేష్, పల్లెర్ల మల్లేష్, బచ్చు విజయ్, కాత నరేష్, ఏనుగుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.
**ఆత్మకూరు (ఎస్) :** సెప్టెంబర్ 17 ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు అన్నారు. బుధవారం తుమ్మల పెన్‌పహాడ్, ఆత్మకూర్ గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భాగస్వామ్యంగా లేని ఆర్‌ఎస్ఎస్, బీజేపీలు చరిత్రను వక్రీకరించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి, నాయకులు దాసరి శీను, నల్లగొండ నాగయ్య, కంచర్ల నర్సమ్మ, వీరయ్య, రాములు పాల్గొన్నారు.


నాగారం : యానాల వీరారెడ్డి స్థూపం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు


ఆత్మకూర్(ఎస్) : నివాళులర్పిస్తున్న నాయకులు

### కఠిన చర్యలు తీసుకోవాలి

**సూర్యాపేటటౌన్ :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి అక్రమంగా చొరబడి భయానక వాతావరణం సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొందరు కాంగ్రెస్ నాయకులు ఎలాంటి అనుమతి లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి చొరబడి అరాచకం సృష్టించారని తెలిపారు. ఈ విషయమై పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, నెమ్మాది భిక్షం, ఆకుల లవకుశ, క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జ్ ముదిరెడ్డి అనిల్ రెడ్డి, మురళీ పాల్గొన్నారు.

### రేషన్ బియ్యం పట్టివేత

**తిరుమలగిరి:** తిరుమలగిరి మండలం కన్నారెడ్డికుంట తండాకు చెందిన లకావత్ వెంకన్న ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 27 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. రెవెన్యూ శాఖ వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు పేర్కొన్నారు.

### వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

**పెన్‌పహాడ్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యం అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని డీఏఓ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం అనిరెడ్డిగూడెం గ్రామంలో రోటరీ క్లబ్ ఆఫ్ చేంజ్‌మేకర్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చేంజ్ మేకర్స్ అధ్యక్షుడు జూలకంటి యోగేశ్వర్‌రెడ్డి, పూర్వ అధ్యక్షురాలు మీనాక్షిరెడ్డి, డైరెక్టర్లు ప్రభాకర్, కృష్ణ, మల్లారెడ్డి, జూలకంటి జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులు, ఎంఎన్‌జే డాక్టర్ సాహితి బృందం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

### ఫాసిస్టుల దుష్ప్రచారాన్ని ఖండించాలి

**సూర్యాపేటటౌన్ :** నిజాం నిరంకుశత్వానికి, భూస్వామ్యవర్గాలకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంపై, కమ్యూనిస్టులపై బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్, బీజేపీలు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ (పీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లా మాధవరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పీఎస్‌యూ ఆధ్వర్యంలో పట్టణంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీఎస్‌యూ జిల్లా కమిటీ సభ్యులు పృథ్వీరాజ్, వెంకన్న పాల్గొన్నారు.

### స్వచ్ఛతా హీ సేవా పోస్టర్ ఆవిష్కరణ

**సూర్యాపేట అర్బన్ :** అక్టోబర్ 2వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి తలిపారు. ఈ మేరకు పోస్టర్ ఆవిష్కరించారు. ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ కిరణ్, డీఈ సత్యారావు, ఆర్వో కళ్యాణి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీపీఓ సోమయ్య, యండీ గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### తలనీలాలకు వేలం

**ఆత్మకూర్ (ఎస్) :** నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయంలో తలనీలాల సేకరణకు బుధవారం వేలంపాట నిర్వహించారు. తలనీలాల కు రూ.11 లక్షలు, పచ్చి కొబ్బరి చిప్పలకు రూ.6.60 లక్షలు, పూలు పండ్లు అమ్ముకునే హక్కులను రూ.5.55 లక్షలకు పలువురు దక్కించుకున్నారు. కొబ్బరికాయలు, పూజా సామగ్రి వేలం పాటలు వాయిదా పడ్డాయి.

### ధర్నాను జయప్రదం చేయాలి

**తిరుమలగిరి :** ఈ నెల 23న జిల్లా కేంద్రంలోని లేబర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు కోరారు. బుధవారం తిరుమలగిరిలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో కొండబోయిన లింగయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**నూతనకల్ :** మండల కేంద్రంలో బుధవారం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి, ఎంఈఓ రాములునాయక్ పాల్గొన్నారు.

### ముగిసిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

**చివ్వెంల :** మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం బుధవారం ముగిసింది. ఆయా గ్రామాల్లో మొత్తం రూ.5.88లక్షల నిధులు దుర్వినియోగం అయినట్లు అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఓ, ఈసీ, టీఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీచేశారు.